నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 14 ఆగస్టు 2024 పేజీలు 8




హర్ ఘర్ తిరంగా స్ఫూర్తిగా..

## మత్తు కట్టడికి గట్టి నిఘా అవసరం

**డ్రగ్స్, గంజాయి రవాణాను అరికట్టాలి**

**మాదకద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించ కుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారుల ను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ లాం టివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించ కుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృ తంగా నిర్వహించాలన్నారు. పాఠ శాలలు, కళాశాలల్లో, వసతి గృహాల్లో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవా ణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని, గిద్దలూరు, వై.పాలెం తదితర మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండా లన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు

మిగతా 3లో

# కులాలను ఉసిగొల్పుతున్న జోగి రమేష్

రేపల్లే, మేజర్‌న్యూస్: తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మాజీ మంత్రి జోగి రమేష్ కులా లను రెచ్చగొట్టేలా మాట్లాడడం సరైంది కాదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడు తూ అగ్రిగోల్డ్ భూముల కుంభకోణంలో జోగీ కుటుంబం పాత్రపై పూర్తి ఆధారాలున్నాయని చెప్పారు. దాదాపు ఐదు కోట్ల రూపాయల ఆస్థిని జోగి కుటుంబం కాజేసిందని, దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన విచారణలో జోగి కుటుంబం కుంభకోణానికి పాల్పడినట్లు తేలిందన్నారు. తన అవినీతి బయటపడడంతో ఏం చేయాలో అర్ధంకాక జోగి రమేష్ కులాలను రెచ్చగొడుతున్నార న్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు 14 ఏళ్ల బాలుడు అమర్నాథ్ గౌడ్ చనిపోతే కులం కూడు పెడుతుందా అన్న వ్యక్తి జోగి రమేష్ అని, అదే రమేష్ ఇప్పుడు మాత్రం తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కులాల గురించి మాట్లాడుతున్నారన్నారు. జోగి రమేష్ కుటుంబం బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి చేసింది శూన్యమని చెప్పారు. బీసీ సంఘాలేవీ జోగి రమేష్‌కు మద్దతివ్వడం లేదన్నారు. అధికా రంలో ఉన్నప్పుడూ జోగి రమేష్ అహంకారంతో విర్రవీగారని, చంద్రబాబు ఇంటిపైకి కత్తులు, కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించారని గుర్తుచేశారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడం లేదని, జోగి రమేష్ కుటుంబం భూ అక్రమాలకు పాల్పడబట్టే వారిపై కేసు పెట్టామని చెప్పారు. ఈ వ్యవహారంలో అధికారులపై కూడా ఏసీబీ కేసు పెట్టిందని చెప్పారు. జోగీ రమేష్ భూ దాహానికి ఆయన కొడుకే బలయ్యాడని అన్నారు. ఇప్పటికీ జోగి రమేష్ బుద్ధి మారలేద న్నారు. మీకు పిల్లలు ఉన్నారు... మాకు అవకాశం వస్తుందన్నట్లు బెదిరింపులకు పాల్పడుతున్నా రని, వైసీపీ నేతల వైఖరే అలాంటిదని, కానీ వారి బెదిరింపులకు ఎవ్వరూ భయపడేది లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అని జోగి రమేష్ మాట్లాడుతున్నారని, నిజంగా రెడ్ బుక్ తెరిస్తే వైసీపీ నేతలు

మిగతా 3లో



**అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు**

**బీసీల అభ్యున్నతికి జోగి కుటుంబం చేసిందేమీ లేదు**

**అమర్నాథ్‌గౌడ్‌ను చంపినప్పుడు కులం గుర్తుకు రాలేదా అని ఎద్దేవా**

**రెడ్ బుక్ తెరిస్తే వైసీపీ నేతలు రాష్ట్రంలో తిరగగలరా**

**మాజీమంత్రి జోగి రమేష్‌పై మంత్రి అనగాని మండిపాటు**

## గృహ నిర్మాణాల లక్ష్యాలు చేరుకోవాలి




**జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ జె.వెంకటమురళి**

బాపట్ల, మేజర్‌న్యూస్: గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. గృహ నిర్మాణాలలో వంద రోజుల ప్రణాళిక పై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పక్కా గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా లబ్ధిదారుల లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాలన్నారు. సిమెం టు, ఇనుము, ఇసుక వంటి సామాగ్రి

మిగతా 3లో

# ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టాలి

**జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ అన్సారియా ఆదేశాలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఇసుక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవడం తో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇసుక రీచులను సంబందిత అధికారులు తరచుగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సహజ వనరులను సమరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామస్థాయిలో వీఆర్వో, వీఆర్ఏలు, గ్రామ కార్యదర్శి, కానిస్టేబుల్ లేదా మహిళా పోలీస్ ఉంటారని, వారి సేవలను సమర్ధ వంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్‌ల వద్ద అవసరం మేరకు సిసి టివిలను ఏర్పాటు చేయాలని కలెక్టర్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఎన్ఫోర్స్మెంట్ చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్‌కు సంబంధించి ఎలాంటి అవసరం ఉన్నా తెలియజేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల

మిగతా 3లో

# బాపట్ల ప్రగతి ప్రదాత వేగేశన: మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పురపాలక సంఘాన్ని సుందరవణం గా తీర్చిదిద్దడం కోసం ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నామని బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.గతంలో కొన్ని సమస్యల కారణంగా ప్రతిరోజు పుర ప్రజలకు మంచినీరు అందించలేకపోయారని ప్రస్తుతం ప్రస్తుత శాసనసభ్యులు ఆదేశాలతో మంచినీటి చెరువుకు పూర్తి స్థాయిలో నీటిని నింపి ప్రతి రోజు కూడా మంచినీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు పుర ప్రజలకు మంచినీరు అందిస్తున్న నేపథ్యంలో గత 40 సంవత్సరాల క్రితం వేసిన మంచినీటి పైపులు కారణంగా 30 లీకేజిలు ఏర్పడినయని లీకేజిలు అన్ని పూర్తి చేసి సురక్షితమైన మంచినీటిని ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గతంలో మూడు మంచి నీటి ట్యాంకులకు నీరు నింపడానికి మూడున్నర గం టల సమయం పట్టే దని ప్రస్తుతం రెండున్నర గంటల సమయంలోపే మూడు మంచినీటి ట్యాంకులను నింపుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘం కు కేటాయించిన 65 లక్షల నిధులతో డ్రైనేజీ వ్యవస్థను,శానిటేషన్ వ్యవస్థను పరిశుభ్రపరు స్తున్నామని, గ్యాంగ్ వర్క్ ల ద్వారా డ్రైనేజీల్లో పేరుకు పోయిన పూడిక మట్టిని తొలగించి మురుగునీరు పారుదలకు కృషి చేస్తున్నామన్నారు.ప్రధాన డ్రైనేజీల్లో జెసిబిల ద్వారా పూడిక మట్టి తొలగించి నీరు పారుదలకు కృషి చేశామని తెలిపారు. పట్టణంలో వీధిలైట్ల సమస్య అధికంగా ఉందని త్వరలోనే దీనికి పరిష్కారం చూపుతామన్నారు. దోమల నివారణకు తొమ్మిది ఫాగింగ్ మిషన్ల ద్వారా ప్రతిరోజు సాయంత్రం సమయంలో ఫాగింగ్ చేస్తున్నామని వివరించారు. ప్రతిరోజు ఇంటింటికి పరిశుద్ధ కార్మికుల్ని పంపించి తడి చెత్త, పొడిచెత్త వేరువేరుగా సేకరించి ప్రధాన రహ దారుల్లో ఎక్కడా కూడా చెత్త వేయకుండా చేస్తామ ని త్వరలోనే పారిశుధ్య కార్మికులను నూతనంగా తీసుకోవడం జరుగుతుందన్నారు.పురపాలక సంఘ కార్యాలయంలో కొన్ని సంవత్సరాల నుంచి మూలన పడి ఉన్న వాహనాలకు మోటార్ వాహనాల తనిఖీ అధికారి ద్వారా వాహనాలను పరిశీలించి వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## బి ఇ సిలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆధ్వర్యంలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో పొగాకు వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో, నిషేధిత ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ఆవరణంలో లో ధూమపానం చేయడం పొగాకు ఉత్పత్తుల అమ్మకం వంటి వాటికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడటం వలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ఈ చటాన్ని కఠినంగా అమలు చేయాలని అతిక్రమించిన వారికి కోట్పా -2003 యాక్ట్ యొక్క జరి మానాలు అమలు చేస్తామని హెచ్చరించారు. అనధికార పొగాకు విక్రయదారులకు ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా అవగాహన కల్పించి చలానా రూపంలో జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు.డాక్టర్ వెంకటేశ్వర్లు డిఐఒ, డాక్టర్ సౌజన్య ఎన్ సి డి పీఓ, కాలేజీ యాజమాన్యం, జిల్లా పొగాకు నియంత్రణ అధికారులు పి సుజాత,బి రమేష్ పాల్గొన్నారు.

## పంచాయతీలకు పెద్ద పీట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పంచాయతీలకు పెద్దపీట వేసి నిధులు విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు.ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ స్వాతంత్ర దినోత్సవానికి కార్యక్రమ నిర్వహణ చిన్న పంచాయతీకి 10,000 పెద్ద పంచాయతీలకు 25,000 కేటాయించి స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రత్యేకంగా మాజీ సైనికులను, పారిశుధ్య కార్మికులకు, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి గౌరవ సన్మానం చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.

## మహిళా చైతన్య దీప్తి కనుపర్తి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళలలో చైతన్యాన్ని రగిల్చి, వారిని స్వాతంత్రోద్యమంలో భాగస్వాములుగా చేశారు కనుపర్తి వరలక్ష్మమ్మ. గాంధీజీ శిష్యురాలిగా జీవితాంతం నేత చీరలే ధరించారు. మహిళల చేత రాట్నం లక్ష్మీ వ్రతాలు చేయించి, వారి చేత నూలు వడికించారు. ఓటు పురాణం రచించి, స్త్రీలందరూ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీ హితైషిణీ మండలి ని స్థాపించి స్త్రీల కోసం విద్యాలయాన్ని, గ్రంథాలయాన్ని నిర్వహించారు. ఆమె తన జీవితాంతం స్త్రీల అభ్యున్నతికి పాటుపడ్డారు.కనుపర్తి వరలక్ష్మమ్మ 46 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో శీలం వారి పాలెం లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి, సాయిబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సుబ్బారావు, అధ్యాపకులు నాగ మల్లేశ్వర రావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ రహిత కళాశాల మన లక్ష్యం: ఎన్ వినోద



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల జాతీయ ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవాన్ని గుర్తించి, అవగాహన పెంపొందించడం, సురక్షితమైన, గౌరవప్రదమైన విద్యా వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద మాట్లాడుతూ విద్యార్థులందరికీ సహాయక, సమ్మిళిత వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలను ఆమె తెలియజేశారు. అటువంటి పద్ధతులను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. ర్యాగింగ్ కు సంబంధించిన సంఘటనలను నివేదించడం పరిష్కరించడం కోసం ఉన్న చర్యలను కూడా ఆమె వివరించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, తద్వారా ఆ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం అవగాహన మెటీరియల్ల పంపిణీ, విద్యార్థులు తమ సమస్యలు, సూచనలను తెలియజేయడానికి ఓపెన్ ఫోరమ్‌లు ఉన్నా యని, విద్యార్థుల సంక్షేమం యొక్క అత్యున్నత ప్రమా ణాలను నిలబెట్టడానికి అందరికీ సురక్షితమైన, వేధింపులు లేని విద్యా అనుభవాన్ని అందించడానికి కళాశాల యొక్క అంకితభావాన్ని విజయవంతంగా బలోపేతం చేసిందన్నారు. డాక్టర్ ఇ. గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ బ్లెస్సీ సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఫణీంద్ర కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: రవాణా శాఖ కమిషనర్ ఆదేశానుసారం బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి.రంగారావు బాపట్ల చీలు రోడ్డు సెంటర్ వద్ద స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలను ఆపి తనిఖీ చేసి స్కూలు బస్ లు కు సరి అయిన నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు మీద తిరుగు తున్న బస్ లను,పరిమితికి మించి స్కూల్ పిల్లలను తరలిస్తున్న ఆటో లను, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకు ండా ప్రయాణిస్తున్న వారికి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారికి అలాగే ఇతర వాహనాలను ఆపి తనిఖీ చేసి సరైన పత్రాలు చూపని వాహనా లకు అపరాధ రుసుం వసూలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని దేనా బ్యాంక్ లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫోటో ఎక్సిబిషన్ తో సహా ఏర్పాటు చేసిన ముందస్తు వేడుకలలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలను తిలకించిన ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ గుణ షీలా, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబ శివరావు వివిధ శాఖల బ్యాంక్ అధికారులు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుణ షీలా ఫోటో ఎక్సిబిషన్ కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదేవిధంగా ప్రస్తుతం దేశం కోసం పోరాడుతున్న సైనికుల బలిదానాలను కూడా ప్రతి భారతీయుడు గుర్తు ఉంచు కొని గౌరవించాలి అని తెలియ జేశారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ఎన్నో లక్షల మంది స్వాతంత్ర్య సమర యోధులు ప్రాణాలు అర్పిస్తే వచ్చిన స్వేచ్ఛ ను స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిది అని తెలియ జేశారు. ఫోటో ఎగ్జిబిషన్ తో సహా ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసిన బ్యాంక్ అధికారులకు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, ఎంపీటీసీ తాండ్ర అభినందనలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ వేడుకలు జరుతున్నట్లు బ్యాంక్ అధికా రులు వెల్లడించారు. అంతిమంగా జాతీయ గీతం జనగణ మనతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో వివిధ శాఖల బ్యాంక్ అధికారులు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, భక్శా రామకృష్ణా రెడ్డి, రుక్మాంగదర రావు, పసుపులేటి ప్రసాద్, పి రాధా కృష్ణ మూర్తి, డి వెంకటేశ్వర్లు, పీత సారథి, ఆడే కిషోర్, దేనా బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చతుర్వేద సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ శంకర విద్యాలయ వ్యవస్థాపకులు పప శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మానంద తీర్థ స్వామి వారి 145 వ జయంతి ఉత్సవములు శ్రీ శంకర విద్యాలయంలో ఘనంగా మూడు రోజులు నిర్వహించారు. ప్రతి దినము ఉదయం గోపూజ, ఏకాదశ రుద్రాభిషేకం, హోమములు, సాయంత్రం భక్తి సంగీత కార్యక్రమములు విష్ణు సహస్రనామ పారాయణము నిర్వహించారు. ముగింపు సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రదేశముల నుండి వేద పండితులు పాల్గొని 4 వేదములు పారాయణం చేసి నారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది వేద పండితులు, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. వేద సదస్సు కు కపిలవాయి రామశాస్త్రి అధ్యక్షత వహించారు. గుళ్ళపల్లి చిన ఆంజనేయ ఘనపాటి తిరుమల తిరుపతి దేవస్థాన పర్యవేక్షకులు గా వ్యవహరిం చారు. కార్యక్రమంలో శంకర విద్యాలయ యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసమస్యలకు రెవిన్యూ సదస్సులు పరిష్కారం: తహశీల్దార్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ ఉత్తర్వులను అనుసరిస్తూ ఈనెల16వ తేదీ నుండి రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించే సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కార మవుతాయని తహసిల్దారు సుశీల పేర్కొన్నారు.స్థానిక రోశయ్య మీటింగ్ హాల్లో మంగళవారం గ్రామ రెవెన్యూ సదస్సుల నిర్వహణ నిమిత్తం గా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో సదస్సులు ఏర్పాటు చేస్తుందన్నారు.భూయజమానులు వారి సమస్య లను అర్జీ రూపంలో ఈ సందర్భంగా అందించాలని తెలి పారు.వాటిని పరిశీలించి సమస్య పరిష్కరించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సర్వేయర్లు, వీఆర్వోలు,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, దేవాదాయ శాఖ అధి కారులు,రిజిస్ట్రేషన్ విభాగం ఉద్యోగులు సదస్సులకు తప్పనిసరిగా హాజరు కావాల న్నా రు. ప్రజల నుంచి వచ్చిన అర్జులను స్వీకరించి వాటి పరిష్కా రం కోసం గా ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచిం చారు.నీటి తీరువా బకాయిల వసూలు పై ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో నియోజకవర్గ జనసేన సమన్వ యకర్త పూసా రాజేష్,మండల వ్యవసాయ శాఖ అధికారిణి సునీత, ఈవోపీ ఆర్డీ శేఖర్ ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు, రేపు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. 14వ తేదీన సాయంత్రం ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 15వ తేదీన ఉదయం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 07.30కి కర్నూలు రోడ్డులో స్టేట్ బ్యాంకు ఆవరణలోని విశ్రాంత మిలిటరీ ఆఫీసర్ల కాంటీన్ వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 8కి ఒంగోలులో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 8.50కి ఒంగోలులో పోలీసు పెరేడ్ గ్రౌండులో జిల్లా యంత్రాంగం నిర్వహించు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 11.30కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7కి ఒంగోలులో ప్రకాశం భవన్ వద్దనున్న హెటల్ కొలాన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఒంగోలు పట్టణ చంద్రన్న సేవా సమితి జరుపు సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. 7.30కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

### కులాలను ఉసిగొల్పుతున్న జోగి రమేష్

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రంలో తిరగగలరా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారమే పరిపాలన సాగిస్తుందని, ప్రతీకార రాజకీయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్సహించరని తెలిపారు. తమ ప్రభుత్వం తప్పు చేసిన వారిని కచ్చితంగా శిక్షిస్తుందని, బాధితులకు అండగా నిలబడి న్యాయం చేస్తుందని చెప్పారు.

### ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టాలి

**మొదటి పేజీ తరువాయి** వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్.పి నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్‌డిఓ సుబ్బారెడ్డి, మైనింగ్ డిడి జగన్నాధరావు, డిటిసి సుశీల, హౌసింగ్ పిడి పేరయ్య, డిపిఒ ఉషారాణి, మార్కాపురం మైనింగ్ ఏడి విష్ణువర్ధన్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




### గృహ నిర్మాణాల లక్ష్యాలు చేరుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో 50 వేల 415 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 16,348 గృహాల నిర్మాణం పూర్తయిందన్నారు. వంద రోజులలో 1,742 గృహాలను నిర్మించాలని లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న జూన్ లోగా 22,001 గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే 6000 గృహాలు ఒక దశ నుంచి మరొక దశలోకి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు తమ గృహాలు నిర్మించుకునేలా చైతన్యపర్చాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి రుణాలు మంజూరైనప్పటికీ గృహ నిర్మాణాలు మొదలు పెట్టకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు నిర్మించుకునే వారికి ఇసుక అవసరమైతే కూపన్స్ ఇవ్వాలని చెప్పారు. తద్వారా ఇసుక సమస్య లేకుండా చూడాలన్నారు. మండల, గ్రామ, సచివాలయాల స్థాయి లో సూక్ష్మ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. నిరంతరం పర్యవేక్షిం చాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల్లో స్ఫూర్తి నింపాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, గృహ నిర్మాణశాఖ పిడి జె.ప్రసాద్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకంలో రూ. 2.17 కోట్లు అవినీతి

## 2023-24 ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఉపాధి హామీ కార్యాలయం వద్ద జరిగిన 2023-24 పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళ వారం జరిగింది. గత వారం రోజులుగా మండ లంలోని పంచాయతీల్లో 2023-24 సంవత్సరం లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై ఆడిట్ నిర్వహించారు. ఆ ఆడిట్ పనులపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో రూ 2,17,33,401.00 లు అక్రమాలు జరిగినట్లు డ్వామా పిడి అర్జున్ రావు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో భారీగా జరిగిన ఉపాధి హామీ పథకంలో అక్ర మాలు ముండ్లమూరు పంచాయతీలో రూ 48.56 లక్షలు, పసుపుగల్లు రూ 28.97 లక్షలు, పూరిమెట్ల రూ. 13.34 లక్షలు, నాయుడుపాలెం రూ. 10.80 లక్షలు, కెల్లంపల్లి రూ. 15.00 లక్షలు, నూజిల్లపల్లి రూ. 9.00 లక్షలు, పోలవరం రూ. 2.87 లక్షలు, సింగన్నపాలెం రూ. 8.76 లక్షలు, జమ్మలమడక రూ. 4.32 లక్షలు, శంకరాపురం రూ. 9.23 లక్షలు, ఈదర రూ. 11.12 లక్షలు, పులిపాడు రూ. 14.17 లక్షలు, ఉమామహేశ్వరం రూ. 5.83 లక్షలు, పెద్ద ఉల్ల గల్లు రూ 75,686.00 లు, తూర్పు కంభంపాడు రూ. 1.32 లక్షలు, మారెళ్ల రూ. 16.35 లక్షలు, వేముల రూ. 22.97 లక్షలు, భీమవరం రూ. 65,023.00 లు, బొప్పుడివారిపాలెం రూ. 5.00 లక్షలు, వేముల బండ రూ.1002.00 లు అవినీతి జరిగినట్లు పిడి అర్జున్‌రావు తెలిపారు. అక్రమా లకు పాల్పడిన ఏపీవో, ఈసీ, టీసీ, ఫీల్డ్ అసి స్టెంట్లు పై కఠిన చర్యలు తీసుకొని వారి నుండి సొమ్మును రికవరీ చేయటం జరుగుతుందని పిడి అర్జున్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఓ యూన్సీరాణి, ఏపీడీలు వెంకటస్వామి, వెంకటే శ్వర్లు, ఎంపీడీవో ఆర్.జనార్ధన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పి వై వెంకటేశ్వరరావు, ఏపీవోలు కొండయ్య, మురళి, నాగరాజు, ఈసీ ప్రసాదు, టిసి రూతమ్మ పాల్గొన్నారు.

### ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు పాపయ్య పాలెం స్పెషల్ ఆఫీసర్, మండల ఏవో ఐ.కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం వై.జంక్షన్ లక్ష్మీపురం నుండి రామకృష్ణాపురం రోడ్డు వరకు పారిశుద్ధ్యంలో భాగంగా రోడ్డు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లని క్లియరెన్స్ చేయడం, అదేవిధంగా అక్కయ్యపాలెం నుంచి జాండ్రపేట పోయే రోడ్డు ఇరువైపులా జంగిల్ చేయడం, దీంతోపాటు రామాపురం రోడ్డు చెత్తాచెదారం శు భ్రం చేయడం జరిగిందని ఏవో ఐ.కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం పంచాయతీ సెక్రెటరీ పూర్ణిమ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

అద్దంకి,మేజర్‌న్యూస్ : రైతులు సాగు చేసే ప్రతి పంటకు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. సింగరకొండ పాలెం గ్రామం లో సాగు చేసిన మొక్కజొన్న పంట ఈ పంట నమోదు ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయించుకున్న రైతులకే మాత్రమే పంటల భీమా పథకం ,గిట్టుబాటు ధరలు, వడ్డీ రాయితీ,పంట నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని,వారు సాగు చేసిన పంట వారి పేరు పైనే నమోదు చేస్తామని తెలిపారు.పై పథకాలు అన్నీ కౌలు రైతులకు కూడా వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఈ. ఓ కోటేశ్వరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు తూమాటి సాయి బాబు పాల్గొన్నారు.

### సచివాలయానికి మార్చురీ బాక్స్ వితరణ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో జాస్తి శ్రీనివాసులు మార్చురీ బాక్స్‌ను విరాళంగా ఇచ్చారు. ఎన్నో ఏళ్లగా తూర్పు గంగవరం ప్రజలు మార్చురీ బాక్స్ కోసం దర్శి, అద్దంకి, చీమకుర్తి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని, ఇక ఇబ్బందులు ఉండవని జాస్తి శ్రీనివాసరావు అన్నారు. పంచాయతీ సెక్రటరీ ఏ.అజయ్, టీడీపీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి(చందన), చాట్ల ఇమ్మానియేలు, సచివాలయ సిబ్బంది అందరూ కలిసి జాస్తి శ్రీనివాసులును సన్మానించారు.



### మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవపై దాడి

కనిగిరి ,మేజర్ న్యూస్ : కనిగిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవులుపై మంగళవారం వీధి వ్యాపారి దాడి చేసారు .వివరాల్లోకెళితే కనిగిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న చెన్నకేశవులుపై మంగళవారం కనిగిరి పట్టణంలోని చెప్పులు బజార్ నందు ఓ వీధి వ్యాపారి దాడికి పాల్పడ్డాడు. కనిగిరి పట్టణంలో ఇటీవల రోడ్ల విస్తరణ కోసం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డుపై ఉన్న బంకులను తొలగించారు.బంకులు తొలగింపు సమయంలో సానిటరీ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవులు దగ్గర ఉండి వాటిని పర్యవేక్షించాడు. దీంతో కక్ష పెంచుకున్న వ్యాపారి అతను చూసి దాడికి దిగటం జరిగింది. దాడిలో గాయపడ్డ సానిటరీ ఇన్స్పెక్టర్ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకొని దాడి ఘటనపై విచారించి కేసు నమోదు చేస్తామని తెలిపారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవలను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పరామర్శించారు.

# మత్తు కట్టడికి గట్టి నిఘా అవసరం



**మొదటి పేజీ తరువాయి** చేయాలన్నారు. ఏ ప్రాంతంలో, ఏ మెడికల్ షాపులో ఎక్కువగా మత్తు సంబంధిత మెడిసన్ అమ్మకాలు జరుగుచున్నాయో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిఘా ఉంచాలని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సంబంధిత మెడిసన్‌ను అమ్మరాదనీ, ఈ విషయాలపై సంబంధిత మెడికల్ షాపు వారికి అవగాహన కల్పించడంతో పాటు మెడిసన్ అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్స్ పక్కాగా నిర్వహించేలా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్‌ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్.పి తెలిపారు. పోలీస్, విద్య, మెడికల్, రెవిన్యూ అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలపై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మైనింగ్ పనుల కొరకు ఇతర ప్రాంతాల నుండి కూలీలు జిల్లాకు వస్తుంటారని, సంబంధిత పరిశ్రమల యాజమాన్యం వారిని సమన్వయము చేసుకొని కూలీలపై నిఘా ఉండేలా మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గత నెల జులై మాసంలో 4 అక్రమ గంజాయి రవాణా కేసులను నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసి 43.4 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ నెలలో 1 కేసును నమోదు చేసి 5 మందిని అరెస్ట్ చేసి 5 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, డిటిసి సుశీల, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, డిఎంహెచ్ఓ డా. సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస్, మైనింగ్ శాఖ డిడి జగన్నాథ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, డ్రగ్స్ కంట్రోల్ ఏడి జ్యోతి, వివిధ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సిఐని సన్మానించిన ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న సీఐ రామ్ నాయక్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సన్మానించారు. మంగళవారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్‌ఐ సైదుబాబు, టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ భారీ తిరంగా ర్యాలీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని వివేకానంద విద్యాపీఠం నుండి విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ తిరంగా ర్యాలీని రాష్ట్రీయ స్వయంసేవక్ నెల్లూరు విభాగ్ ప్రచారక్ నవీన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున లు జెండా ఊపి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ తిరంగా ర్యాలీ వివేకానంద విద్యాపీఠం నుండి పట్టణంలోని నాలుగు మాడవీధులలో విద్యార్థులతో వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో పట్టణ పురవీధులు మారుమ్రోగాయి.. ఈ సందర్భంగా 77 సంవత్సరాల స్వతంత్ర%శీ% లో దేశ ప్రజలందరూ ప్రతి ఇంటా జరుపుకునే గొప్ప పండుగ స్వాతంత్ర దినోత్సవమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకొని దేశ సమైక్యతను తెలియజేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంపర్కు ప్రముఖు కాలం రాజు రామకృష్ణ, పాఠశాల సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ అంజిరెడ్డి, ఏబీవీపీ నగర కార్యదర్శి పవన్ కుమార్, ఏవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశింద్ర, జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ నారాయణ, వెంకటేశ్వర్లు ,భాను తేజ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రైజ్‌లో మానవీయ విలువలపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నేడు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సండ్రాతో మానవీయ విలువలు అను అంశముపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా సుధీర్ సండ్ర, మోటివేషనల్ స్పీకర్, లైఫ్ స్కిల్స్ ట్రైనర్, సైకాలజిస్ట్ హైదరాబాద్ నుండి రైజ్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు అంతరించిపోతున్న మానవ సంబంధాలను ఎలా పునరుద్ధరించుకోవాలి, అంతే కాకుండా సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకొన్న అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన పలువురి జీవిత విశేషాలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను సమాధానాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైజ్ కృష్ణ సాయి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లికలు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటుగా క్రమశిక్షణ అవసరమని తెలియచేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగురవేయాలని కనిగిరి ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక అమరావతి గ్రౌండులో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో జాతీయ జండా ఎగురవేయాలన్నారు. ఆడంబరాలు, హంగు ఆర్భాటాలు లేకుండా ఉన్న తేడాను గత పాలనకు, కూటమి పాలనకు తేడాను గమనించాలన్నారు .స్వయం కృషితో ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. నాకు ఏమి చేసింది అనేదానికి బదులు నేను ఈ దేశానికి ఏమి చేశాను అనేవిధంగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.అమరవీరుల త్యాగాలు ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో జాతీయత, జాతీయ నాయకుల గొప్పతనాన్ని వెలికితీసేందుకు టీం ఉగ్ర మరియు జననీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 మండలాల్లో గల హైస్కూల్లో టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, చింతలపూడి తిరుపాలు, రోషన్ సంధాని, సద్గురుమూర్తి, గుడిపాటి ఖాదర్, గయాజ్, జానీ, అరుణ పార్వతి, తులసి, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## 354 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

చీరాల, మేజర్‌న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, భారతీయ జనతా పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తిరంగా యాత్రను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా చీరాల వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 354 అడుగుల జాతీయ జండాను భారత్ మాతకు జై అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకెళ్లారు.అనంతరం వారు మాట్లాడుతూ చీరాలలో తొలిసారిగా 354 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టామని ప్రతినిధులు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలపై నేటి యువతకు అవగాహనా కోసం కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగ్ యాత్ర పేరుతో చైతన్య కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు, పూర్వ కార్యకర్తలు, న్యాయవాది హేమంత్ కుమార్, వెంకటరమణరావు, మణికుమార్, ప్రసాద్, ఈశ్వర్ లాల్ నాయక్, వంశి, వెంకట చంద్ర, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ




అద్దంకి, మేజర్ న్యూస్: హర్ ఘర్ తిరంగా ర్యాలీని అద్దంకి పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గొరకాయ పాలెంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీని మండల విద్యాశాఖ అధికారులు గంగాధర్ రావు, సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జరగనున్న స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ ర్యాలీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భారతీయుడు దేశభక్తి, జాతీయతాభావం పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జెండాను చేతబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంగ్లా రోడ్, పురపాలక కార్యాలయం మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పురపాలక కార్యాలయం వద్ద పురపాలక కమిషనర్ సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై, కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగరవేసి జాతి సమైక్యతను చాటాలన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ లక్కెన బోయిన ఎస్తేరమ్మ, కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజిని, జహీరా, అత్తులూరి రమేష్, కొమ్మాలపాటి సుధీర్, కొత్తగొర్ల వెంకట సుబ్బారావు, జబ్బార్, అధికారులు, గ్రంథ పాలకుడు సుగుణ రావు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, రంగిశెట్టి సాంబశివరావు (లహరి) తదితరులున్నారు.

## వైఏ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన




చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైఏ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ నీలాకుమారి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా కళాశాలకు వచ్చే విద్యార్థుల సీనియర్లు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ పేరుతో వారిని ఇబ్బంది గురిచేయడం, ఏడిపించడం వంటి దుశ్చర్యలకు పాల్పడరాదన్నారు. చదువుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి విద్యార్థి మంచి మెళకువలతో ఉండాలన్నారు. అదేవిధంగా యాంటీ డ్రగ్ ఇతర మాదక ద్రవ్యాలపై ఎస్సై హరిబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. మౌనికతో పాటు ప్రొఫెషనల్ వింగ్స్ నాయకులు మందలపు నాగేశ్వరరావు, ఇంకా పలువురు తాడేపల్లిలో లోకేష్ ను కలిశారు. కందుకూరు నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ ప్రాంత యువత ఎదురుచూస్తోందని చెప్పారు. వారి ఆశయాలకు అనుగుణంగా, కందుకూరు ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి, వివిధ అంశాలలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని లోకేష్ కు విన్నవించారు. కాగా తాము చెప్పిన అంశాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని మౌనిక తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు సహాయ సహకారాలు అందించి, నియోజకవర్గ అభివృద్ధికి అండదండలు అందించాలని కోరినట్లు ఆమె చెప్పారు.



## బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

అద్దంకి, మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమదాని శ్రీరామ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అద్దంకి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తూ రాంనగర్, బంగ్లా రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్, భవాని సెంటర్ మీదగా 100 మంది యువకులు పార్టీలకతీతంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ మండవ రామకృష్ణ, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారావు, రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్ బంగారు బాబు, అద్దంకి పట్టణ అధ్యక్షులు కాలేషా బాబు విరాట్, కిసాన్ మోర్చా సురేష్, అశోక్, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభల ఏర్పాటు

మర్రిపూడి, మేజర్ న్యూస్ : మండలంలో ఈ నెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వరకు రెవిన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి ఏ.ఉదయ భాస్కర్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రమైన మర్రిపూడి వెలుగు కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను ఏర్పాటు చేశారన్నారు, సచివాలయం అధికారులు గ్రామ సభల సమయంలో సమగ్రమైన రికార్డులతో గ్రామ సభకు హాజరుకావాలన్నారు. భూసమస్యలపై ప్రధానంగా గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందన్నారు,22 (ఏ ) యాక్ట్ ప్రకారం నిషేధిత భూములను గుర్తించడం జరిగిందని, వాటి వివరాలను గ్రామసభల్లో ప్రజలకు తెలియపరచాలని కోరారు.ప్రజా సమస్యలను పరిష్కారంచే దిశగా అధికారులు సహకరించాలన్నారు, ఈ గ్రామ సభలకు జిల్లా కలెక్టర్ ఏదో ఒక రోజు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు,ప్రతి గ్రామ సభకు ఉన్నత స్థాయి అధికారులు ఒకరు హాజరవుతారని గ్రామ స్థాయి అధికారులు ఏ ఒక్కరు కూడా గ్రామ సభకు గైర్హాజరు కాకూడదని తెలిపారు,వివాదాస్పద భూములను గుర్తించి సత్వరమే పరిష్కార మార్గం చూపాలన్నారు.ప్రజలు సమస్యలపై ఇచ్చే అర్జీలకు ప్రతి ఒక్కరికి ఎండార్స్మెంట్ ఇవ్వాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదే అన్నారు, ఈ గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు,ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానంగా భూ



సమస్యలపై గ్రామసభలు జరుగుతున్నాయన్నారు,ప్రతి గ్రామంలో దేవాలయాలపై మైకులు ద్వారా లేక దండోర ద్వారా గ్రామసభ ను నిర్వహిస్తున్నట్లు ముందుగానే గ్రామస్తులకు తెలపాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భూపతి అన్ని గ్రామాల వీఆర్వోలు సర్వేయర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవోకు సన్మానం

పామూరు, మేజర్న్యూస్: ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బి.సురేష్‌ను తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. మాచవరం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలి మీద పామూరు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా మంగళవారం గౌరవప్రదంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మన్నం రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, దేవరపు మాల్యాద్రి, షేక్ కాజా రంతుల్లా, కోటపాటి రాము, పాలపర్తి వెంకటేశ్వర్లు, సాంబయ్య, దండిబోయిన మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

మర్రిపూడి, మేజర్ న్యూస్ :మండల తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జ్వాల నరసింహారావు ను టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జ్వాలను శాలువా కప్పి,బొకే అందించి సన్మానించారు.తాహ సిల్దార్ ను కలిసిన వారిలో మర్రిపూడి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు మంగమూరి నాగేశ్వరరావు,అంకెపల్లి రమణారెడ్డి ఉన్నారు.



## తహసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

కొనకనమిట్ల ,మేజర్ న్యూస్ : కొనకనమిట్ల మండల తాహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సురేష్ ను మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కు శాలువా కప్పి,బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.తాహసిల్దార్ ను కలిసిన వారిలో ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు , ఎస్సీసెల్ నాయకులు కోటేశ్వరావు , జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి , వైస్ ఎంపీపీ కరుణయ్య, గాడి కోనేటిరెడ్డి , రవీంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేషనల్ హైవేకి భూసేకరణ



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండల పరిధిలో నేషనల్ హైవే 765 నెంబర్‌పై వెళుచున్నది, ఇందులో భాగంగా భూ సేకరణ చేయటం జరుగుతున్నదని పెద్ద దోర్నాల నూతన ఇంచార్జి తాసిల్దారుగా నియమితులైన పి.సైలేంద్ర కుమార్ మీడియాకు తెలియజేశారు. ఈ క్రమంలో పెద్ద దోర్నాల మండలంలో ప్లాట్లు 20 నుండి 25 సంవత్సరాల మధ్య వేసినట్లు రెవిన్యూ సిబ్బంది తెలియచేసినట్లు తెలిపారు. సదరు ప్లాట్లకు సంబంధించిన లేఔట్స్ లేకపోవడంతో పాటు సదర్ ప్లాట్లు ఎవరికి చెందినవో తెలియకపోవటం వలన భూ సేకరణ చేయడం కుదరక ఆలస్యం అవుతుందని, కొన్నవారు దూర ప్రాంతాల్లో ఉన్నావారు కావడంతో భూ సేకరణ చేయటం ఆలస్యం అవుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సేకరణలో ఎవరి భూములయితే నేషనల్ హైవే రోడ్డు పరిధిలో పోయాయో వారికి సంబంధించిన భూమి పత్రాలు డాక్యుమెంట్లు( కొనుగోలు దారుని పేరు, ఫోన్ నెంబర్, చిరునామా) ఈసీ, తదితర వివరాలను పెద్ద దోర్నాల మండలం తాసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ కానీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కానీ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కానీ తెలియజేసి తమ ఆధారాలను మొత్తం కార్యాలయంతో సమర్పించినట్లయితే వారికి నష్టపరిహారం గవర్నమెంటు రేటు ప్రకారం ఇవ్వటం జరుగుతుందని పెద్ద దోర్నాల ఇంచార్జ్ తాసిల్దార్ పీ.సైలెంద్ర కుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 30 వరకు ప్రతి రెవిన్యూ గ్రామంలో ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు ఇంచార్జ్ తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించడానికి షెడ్యూలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, ఇన్చార్జి తాసిల్దార్‌గా నియమితులైన పి.శైలేంద్ర కుమార్, నేషనల్ హైవే ఏఈ, రావి రాధిక, మండల రెవెన్యూ ఆర్.ఐ.వెలుదండ్ల నాగేశ్వరరావు, విఆర్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిపిడిపిలో చెత్త నుండి సంపదపై శిక్షణ



కొమరోలు, మేజర్న్యూస్: చెత్త నుండి సంపద సృష్టించడంపై కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జిపిడీపీ శిక్షణ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిపిడిపి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు కార్యదర్శులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎస్ డబ్ల్యు పిసి షెడ్లను పరిశుభ్రంగా ఉంచటం, అక్కడ మొక్కలను పెంచడం, అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో గృహాల నుండి వచ్చే చెత్తను షెడ్ల వద్దకు చేర్చడం, అక్కడ సెగ్రిగేషన్ చేసి తడి పొడి చెత్తగా విభజించడం, వర్మీ కంపోస్ట్ ను ఏర్పాటు చేసి సేంద్రీయ ఎరువులు తయారు చేయటం, ప్లాస్టిక్ పదార్థాలను, ఇతర సీసాల నుండి సంపద, విష పదార్థాలను కాల్చివేయడం, ఈ విధంగా చెత్త నుండి సంపదను సృష్టించటం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా సంపదను సృష్టించుకోవడం ఒక భాగమని పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో అన్ని రకాల వనరులను ఉపయోగించుకొని, ప్రభుత్వ నిధులను కలుపుకొని పంచాయతీల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి ఆదామ్ షఫీ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 'మద్దాళి' కి టంగుటూరి ప్రకాశం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం

చీమకుర్తి, మేజర్న్యూస్ః స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు అందుకున్నారు. ఒంగోలు కల్చరల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరియు సాంస్కృతిక విభావరి నిర్వహించిన కార్యక్రమంలో డా.మద్దాళి మాధవరావుకు టంగుటూరి ప్రకాశం పంతులు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు టి.అరుణ చేతుల మీదగా అందుకున్నారు. మాజీ ఎంపిపి ఎన్.నరసమ్మ, అన్నమయ్య మురళి, గాయకురాలు సంగీత, ఆర్గనైజర్ శ్రావ్య రెడ్డి, ఈ కార్యక్రమానికి మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డా.మద్దాళి మాధవరావు సాహిత్య, కళా మరియు సేవా రంగంలో విస్తృతంగా పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. చీమకుర్తిలో 2015 స్వర్గీయ ఘంటసాల విగ్రహాన్ని అయన కుమారుడు ఘంటసాల రత్నకుమార్‌చే ఏర్పాటు చేయటం జరిగింది. అంతే కాకుండా ఘంటసాల జయంతి, వర్ధంతిని ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుతున్నారు. త్వరలో ఘంటసాల విగ్రహం ప్రక్కనే గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ధాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు డా.మద్దాళి మాధవరావు విలేకర్లకు తెలిపారు. టంగుటూరు ప్రకాశం పంతులు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు రావటం పట్ల స్థానిక పట్టణ ప్రముఖులు, పలు స్వచ్ఛంద సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు 'డా.మద్దాళి' కి అభినందనలు తెలియజేశారు.



## తాహసిల్దార్‌కు అభినందనలు

### - పుష్పగుచ్ఛం అందజేసిన పువ్వాడి

పామూరు, మేజర్న్యూస్: మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.రమణారావును తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, షేక్ కాజా రంతుల్లా, కోటపాటి రాము, దండిబోయిన మల్లికార్జున పాల్గొన్నారు.

## 243 పొగాకు బేళ్లు తిరస్కరణ



కొండేపి, మేజర్న్యూస్: కొండపి వేలం కేంద్రంలో మంగళవారం 243 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలం, వెంకటక్రిష్ణపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1158 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 915 బేళ్లను కొనుగోలు చేశారు. మిగిలిన 243 బేళ్లను వివిధ కారణాల చేత తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.204లు, సరాసరి ధర రూ.296.52లు పలికిందన్నారు.



## పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, రోటరీ పూర్వ అసిస్టెంట్ గవర్నర్, రొటేరియన్ అద్దంకి లేవిప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా, వారి సౌజన్యముతో అద్దంకి రాంనగర్ కి చెందిన పేద మహిళ పుండ్ల కోటేశ్వరమ్మకు కుట్టుమిషన్ మంగళవారం అందించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ప్రతి రొటేరియన్ తమ పుట్టినరోజు, పెళ్లిరోజులను ఇలా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పేర్కొన్నారు.ముందుగా బర్త్డేకేక్ కట్ చేసి లేవిప్రసాద్ కి రోటరీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.తమ కుటుంబ పోషణకు ఈ కుట్టు మిషన్ బాగా ఉపయోగ పడుతుందని, ఈ సహాయం చేసినందుకు, లేవిప్రసాద్ కు, రోటరీ సంస్థకు కోటేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో , అళహరి హరిప్రసాద్, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకర దత్తు,పువ్వాడ రామకోటేశ్వరావు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు ), నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి,పసుపులేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పృధ్వీచంద్రకు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ముల్లూరి పృధ్వీచంద్ర మృతిచెందాడు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పృథ్వీచంద్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు నాయకులు ఉన్నారు.



## కాలువల పూడికతీత పనులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం పారిశుధ్య నిర్వాహణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వి.ఆర్.నగర్ ప్రాంతంలో కాలువల్లో పూడికతీత చెత్తాచెదారం తీసివేత రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు తొలగింపు మురుగునీరు నిల్వలేకుండా చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలు ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం మురుగునీరు కాలువలు పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని అదేవిధంగా రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, స్థానికులు ఉన్నారు.

## విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జి డి నాగవెంకటలక్ష్మి

అద్దంకి, మేజర్ న్యూస్:విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ డి నాగ వెంకటలక్ష్మి అన్నారు. సంతమాగులూరు, బల్లికురవ వద్ద నిర్వహించబడుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.విద్యార్థులకు అందింపబడుతున్న ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న వసతులను తనిఖీ చేయడం జరిగింది. ముందుగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో విద్యార్థులకు అవసరమైన చట్టాలు గురించి వివరించారు.విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగించారు.విద్యార్థుల సమస్యల గురించి, వారికీ అందజేయబడుతున్న వసతులు, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు.

**సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్...**

సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు




సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన క్రిమినల్ కేసులతో పాటు సివిల్,చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాద కేసులు పరిష్కారం చేసుకోవచ్చని చెప్పారు.

## విద్యుత్ వినియోగదారుల అదాలత్‌కు 13 అర్జీలు

కొండేపి, మేజర్‌న్యూస్: మంగళవారం కొండపి గుడి పల్లి చందు కళ్యాణ మండపంలో జరిగిన కందుకూరు డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లో మొత్తం 10 మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలకు సంబంధించి 13 అర్జీలు నమోదైనట్లు విద్యుత్ ఏఈ కోటయ్య తెలియజేశారు. అందులో 6 బిల్లింగ్ సమస్యలు వెంటనే పరిష్కారం జరిగింది. మిగిలిన 7 విద్యుత్ లైన్లకు సంబంధించిన సమస్యలను త్వరలో పరిష్కారం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేలు, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, సాంకేతిక సభ్యులు వెంకట కృష్ణ, ఆర్థిక సభ్యులు శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు సునీత, ఒంగోలు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వి.జి సత్యనారాయణ, జిల్లా సాంకేతిక ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ హైమావతి, కందుకూరు ఆపరేషన్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య, జిల్లా



అకౌంట్స్ ఆఫీసర్ కొత్తిమీర సుబ్బారావు, సింగరాయకొండ సబ్ డివిజన్ అధికారులు పి.యుగంధర్, కందుకూరు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన విద్యుత్ వినియోగదారులకు, అధికారులకు తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై పసికందును వదిలి వెళ్లారు

### మండలంలోని ఏల్చూరులో ఘటన



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలోని దర్గా భావి వద్ద సోమవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసికందును బావి వద్ద విడిచి వెళ్లారు పసికందు ఆర్తనాదాలు గమనించిన చుట్టుపక్కల వారు వెళ్లి చూడగా అప్పుడే పుట్టిన ఆడ శిశువు వారి కంటబడింది జరిగిన ఘటనతో తల్లడిల్లిన గ్రామస్తులు స్థానిక అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులకు సమాచారం అందించారు ఆడపిల్ల పుట్టిందను కారణాలు ఏమైనప్పటికీ పసికందు రోడ్డుపై వదిలివేయడం మండలంలో చర్చనీయాంశమైంది సమాచారం అందుకున్న పోలీసులు పసిపాపను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక వైద్యం కోసం తరలించారు ఒంగోలు చైల్డ్ హెల్ప్ లైన్ సంస్థ ప్రతినిధులు పసిపాప ఆరోగ్య సంరక్షణ కోసం ఒంగోలు రిమ్స్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు ప్రస్తుతం పాప ఆరోగ్యంగానే ఉన్నట్లు వారు తెలిపారు పూర్తి విషయాలు విచారణలో తెలియాల్సి ఉంది.

## రైతులు తప్పకుండా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాపాయిపాలెం గ్రామంలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ పరిశీలించడం, ఈ పంట నమోదు వలన ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగినది. ఇందులో భాగంగా ఉచిత పంటల భీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు, ధాన్యం కొనుగోలు, ప్రభుత్వం అమ్మకం పైన రైతులకు లాభం, పంట నష్టం జరిగినప్పుడు పండించిన రైతుకు మాత్రమే నష్టపరిహారాన్ని అందించడం, గ్రామంలోని పంటలు వాటి రకాలు మొత్తం విస్తీర్ణం స్టాటిస్టికల్ డిపార్ట్మెంట్ వారికి, ఆదాయ ఉత్పత్తుల చేయడానికి పనికొస్తుంది. కనుక ప్రతి రైతు విధిగా రైతు సేవ కేంద్రంలో గల గ్రామ వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులు ద్వారా ఈ క్రాప్ బుకింగ్‌ని చేయించుకోవాల్సిందిగా వేటపాలెం మండల రైతులకు సూచించడం జరుగుతుంది. ఈ కార్య క్రమంలో పాపయపాలెం గ్రామ వ్యవసాయ సహా యకులు వినయ్, పాపాయాపాలెం రైతులు పాల్గొనడం జరిగింది.

## 2వ రోజు కార్యదర్శులకు శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల కార్యాలయం నందు పంచాయతీ కార్య దర్శులకు జరుగుతున్న మూడు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా రెండో రోజు ఎస్‌డబ్ల్యూపిసి ఫీల్డ్ విజిట్ మండలంలోని రామన్నపేట నందు జరిగినది. ఈ కార్యక్రమంలో వర్మి కంపోస్ట్, వానపాముల పెంపకంపై సలహాలు, సూచనలు కార్యదర్శులకు, పారిశుద్ధ కార్మికులకు వివరించడం జరిగింది. మండలంలోని అందరు క్లాప్స్ మిత్రలు కూడా హాజరు అయినట్టుగా ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ తెలిపారు.








## ఘనంగా బోనం మోహన్‌రెడ్డి, రవిచందన నిశ్చితార్థ వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: సిమెంట్ దుఖానాల అధ్యక్షులు బోనం పిచ్చిరెడ్డి,పార్వతిల ఏకైక కుమారుడు బోనం మోహన్‌రెడ్డి,మాల్య రామలింగారెడ్డి,రాఘవమ్మల కుమార్తె రవిచందనల నిశ్చితార్ధ వేడుకలు కనిగిరిలోని తాల్లూరి కళ్యాణమండపంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కంభం మాజీ శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మోహన్‌రెడ్డి, రవిచందన లను ఆశీర్వదించారు.కాబోవు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయకార్యదర్శి యర్రం వెంకటరెడ్డి, లైన్‌మెన్ రమణారెడ్డి,కొనకనమిట్ల మాజీ సర్పంచ్ కొండారెడ్డి,పేరం పెద్దిరెడ్డి,సరవరపు గోపాల్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి,పులుసు శ్రీనివాసరెడ్డి, గుంటూరి నాగిరెడ్డి,గుంటూరి శ్రీనివాసరెడ్డి,బోనం బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.




## సాయిబాబా వృద్ధాశ్రమంలో అన్నదానం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన బత్తుల కళ్యాణ్, అనూషల కుమార్తె గోపిచంద్రిక పుట్టినరోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, కేక్ కటింగ్, పండ్లు మిఠాయిలు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు, బత్తుల గురవయ్య, బండారు అనిల్, బత్తుల చంటి, బండారి సుధాకర్, బత్తుల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## దేశ నాయకులకు ఘన నివాళి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : దేశ స్వాగతం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు లర్పించడం జరిగిందని గ్రంథ పాలకుడు అజయ్ బాబు తెలిపారు. మంగళవారం గ్రంధాలయంలో ఆజాధీ కా అమృత్ మహోత్సవ్ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య దేశనాయకులు త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూ స్కూల్ చైర్మన్ మస్తాన్ వలి, గ్రంథపాలకులు సి.హెచ్ అజయ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహించాలి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకు వేదిక అయిన పోలీసు పరేడ్ గ్రౌండ్ ను మంగళవారం ఆమె సందర్శించి ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను ఎస్.పి. ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హెూదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రొటోకాల్ కచ్చితంగా పాటించాలని అన్నారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయలోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు. అతిథులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందు కు వచ్చే వారికి తాగు నీరు, ఇతర స్నాక్స్ అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్థిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్.పి. మాట్లాడుతూ ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బం దులూ కలుగకుండా చూడాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారి వెంట ఏ.ఎస్.పి.లు నాగేశ్వరరావు, అశోక్ బాబు, డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# ఓటర్ల జాబితా తయారీ పై సమీక్ష సమావేశంలో కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్‌ఓలతో మంగళవారం అమరావతి నుంచి వీక్షణ సమావేశం జరిగింది. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందిం చడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇం టింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగు తుందని ఎన్నికల ప్రధాన కార్యదర్శి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాల న్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28 వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. తదుపరి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.





డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాల న్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో చూడాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శ కాలు పక్కాగా అమలు చేయాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేసీ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఈఆర్‌ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఉగ్రకు అభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ అభివృద్ధి కొరకు జన హృదయ విజేత కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సిసి రోడ్ల నిర్మాణం కొరకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించడం అభినందనీయం అని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు అన్నారు. మంగళవారం నేటి దినపత్రిక సూర్యతో ముచ్చటించారు. 2013 - 2014 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి పట్టణానికి స్పెషల్ ఆర్ఎం గ్రాంట్ క్రింద కోటి రూపాయలు మంజూరు చేయించి సిమెంట్ రోడ్లను వేపించిన ఘనత ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి దక్కిందన్నారు. నేడు కనిగిరి ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలలకే పామూరు పట్టణ అభివృద్ధి కొరకు అంతర్గతంగా ఉన్న రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయడం హర్షణీయం అన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో హై వేన్డ్ విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం హై వేండ్ హైస్కూల్ విద్యార్థులు షూటింగ్ బాల్ జిల్లా స్థాయిలో ప్రతిభను చాటారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల 7 వ షూటింగ్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో కె. హేమభాగ్యశ్రీ 9 వ తరగతి ఏం. నర సింహారెడ్డి 9 వ తరగతి, కె. శివ అంజిరెడ్డి 9 వ తరగతి, ఆర్. చరణ్ సుందర్ 8 వ తరగతి 10 , 11 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కోట చిత్తూరు జిల్లాలో జరిగిన షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు (హై వెండ్ హై స్కూల్ విద్యార్థులు) ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఉదయ చంద్రరావు ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్ చాందిని , మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టీ గోపిరాజు, ఇంచార్జి లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

## విద్యుత్ విజిలెన్స్ దాడులు

### - రూ.131000 అపరాధ రుసుము వసూలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు ఆర్.శ్రీనివాసరావు కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.హరిబాబు మాట్లాడుతూ 1180 సర్వీసులను తనిఖీ నిర్వహించామని 27 సర్వీసులు నుంచి 131000 లక్షల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేసినట్టుగా తెలిపారు. వీరిలో అదనపులోడు వాడుతున్న 24 మంది 74000 మూడు సర్వీసులలో విద్యుత్ సౌర్యం గుర్తించి 57,000 జరిమానా విధించారు ఎక్కడైనా విద్యుత్ సౌర్యం జరిగితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రోగ్రాంలో శ్రీనివాసరావు, టి.శ్రీకాంత్, హనుమం తునిపాడు జెఇ వి.మణికంత, డివిజన్లోని ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తకు నివాళులర్పించిన నక్క ఆనంద్ బాబు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులో తెలుగుదేశం పార్టీసీనియర్ కార్యకర్త తాతినేని మోహన్ తండ్రి తాతినేని నాగేంద్ర ప్రసాద్(55)మంగళవారం ఉదయం 6 గంటలకు అనారోగ్య కారణంగా మృతి చెందడం పట్ల మాజీమంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్‌బాబు కొల్లూరువిచ్చేసి మృత దేహానికి ఘన నివాళులర్పించారు.

# 9వ రోజు ఘనంగా శ్రావణ మాస పూజలు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రావణమాసం సందర్భంగా తొమ్మిదవ రోజు మంగళవారం పారాయణ కార్యక్ర మం భట్టిప్రోలు గ్రామంలోని ఆత్మూరి వెంకట సుబ్బా రావు-లక్ష్మీసునీత గృహము నందు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బుర్లె అరుణ కుమారి పర్యవేక్షణలో అమ్మవారికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచమంతా 64 వేల శక్తి పీఠాలు ఉన్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ మూడు శక్తి పీఠాలు చూస్తే చాలని, ఒకటి పంజాబ్ నందు జలంధర పీఠం,రెండు అస్సాం నందు,మూడు కంచి పీఠము దక్షిణ భారతదేశం నందు కలవలి తెలిపారు.ఈ పూజ కార్యక్రమములో మానేపల్లి నవోదయ,బుర్లే ధనలక్ష్మి, మాటూరు గృహలక్ష్మి,ఎండూరి సూర్యప్రభ, మానేపల్లి గాయత్రీ దేవి,గాయత్రి, కృష్ణకుమారి, తూనుగుంట్ల శ్రీవాణి మరియు కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.



## సమన్వయంతోనే పంచాయతీల అభివృద్ధి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అభివృద్ధి ప్రణాళిక మేరకు సర్పంచులు పంచాయతీల ప్రగతికికృషి చేయాలని ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు సూచించారు మంగళవారం మొగులూరు గ్రామంలో డంపింగ్ యార్డ్ దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీరు పారిశుద్ధగా నిర్వహణ సంపద కేంద్రాలపై వినియోగం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, మొగులూరు సర్పంచ్ ఆదిలక్ష్మి, కంకణంపాడు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను పాత పద్ధతిలోనే ఫోన్ పే ద్వారా మాత్రమే చెల్లించుటకు విద్యుత్ శాఖ వారు అనుమతి ఇచ్చినట్లు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పువ్వాడ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు ఈ సమాచారాన్ని గమనించి మీ విద్యుత్ బిల్లులు ఫోన్ పే ద్వారా గడువు లోపు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## నల్లమల ప్రాంతంలో రాతి శాసనాలను గుర్తించిన వడ్డే మాదవన్



పొదిలి,మేజర్‌న్యూస్: నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గ్రామ పరిసర ప్రాంతాలలో రాతి శాసనాలు గుర్తించడం జరిగిందని పురావస్తు పరిశోధన విద్యార్థి వడ్డే మాధవ్ తెలిపారు.ఆది మానవుల స్టోన్ టూల్స్,శాసనాల కోసం అడవిలో సంచరిస్తుండగా మూడు శాసనాలు కనుగోవడం జరిగింద ˇన్నారు.ఆ మూడు శాసనాలు ఎస్టాంపేజ్ తీసి ఎపి గ్రాస్లి డిపార్ట్‌మెంట్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా(ఎఎస్ఐ)కి పంపా మన్నారు.వాటిని ఎస్టాంపీజ్ ఆధారంగా పరిశీలించగా ఒక శాసనం వారికి తెలిసి ఉందని మిగిలిన రెండు ఇంత వరకు రికార్డుల్లో నోట్ అవ్వలేదన్నారు.ఆరెండింటిలో ఒకటి 19వ శతాబ్దంకు చెందింది కాగా,రెండవది 15వ శతాబ్దానికి చెందిందిగా గుర్తించారు. రెండు శాసనాలలో 15వ శతాబ్దంకు చెందిన శాసనం మీద చెక్కబడిన తేది,సంవత్సరమును బట్టి శాసనం 2వ దేవరాయ కాలం నాటిదని గుర్తించారు.అయితే ఆ శాసనం మెడ ఉన్న విషయం పరిశీలిస్తే 2వ దేవరాయులు ఉదయగిరి పర్యటను వచ్చినప్పుడు ఉత్సవాల నిర్వహణకు రాజశ్రీ పర్వత మల్లికార్జున దేవునికి సర్వమాన్యంగా పాలుట్ల గ్రామానికి బహుమతిగా 800 వరాహాల బంగారు నాణేలు ఇస్తున్నట్లు ఆ శాసనంలో ఉన్నట్లు చెప్పారు.ఈ శాసనంలోని అక్షరాల అనువాదానికి సహకరించిన పి గ్రాఫిస్ట్ డాక్టర్ ఎం యేసుబాబు,రిసెర్చ్ సూపర్ వైజర్ ప్రొఫెసర్ ఎస్ మురళీమోహన్‌లకు వడ్డే మాధవ్ ధన్యవాదాలు తెలియజేశారు.



# పొదిలిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం





పొదిలి ,మేజర్ న్యూస్ : ఆజాదీకా అమృత మహొత్సవంలో భాగంగా మంగళవారం పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వీరిశెట్టి జూనియర్ కాలేజీ, బెల్లంకొండ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి , సీఐ డి మల్లికార్జునరావు, మండల అభివృద్ధి అధికారి శ్రీకృష్ణ, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు , శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి , వీరిశెట్టి జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ శ్రీ మద్దుల శ్రీనివాసరావు , ఉడుముల హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇల్లూరి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు.అందులో భాగంగా భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటికి తీసుకొని రావడానికి, ప్రజల్లో దేశ సమైక్యత, జాతి సమగ్రత, దేశభక్తిని పెంపొందించడంతోపాటు, జాతి ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో,దేశవ్యాప్తంగా తమ ఇళ్లపై జాతీయ మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేయాలని కోరారు. అనంతరం మార్కాపురం అడ్డరోడ్డు నుండి వీరిశెట్టి జూనియర్ కాలేజీ విద్యార్థులు,విద్యావేత్తలు, మేధావులు త్రివర్ణ పతాకాలు చేతపట్టుకుని, దేశభక్తి పూరిత నినాదాలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ విద్యార్థులు అందరూ మానవహారంగా నిలబడి జాతీయ గీతాలు ఆలపించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు జాతీయ నాయకుల విగ్రహాలకు ముఖ్య అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి , స్థానిక బిజెపి నాయకులు చిట్టిశెట్టి శ్రీనివాసులు, మునగాల కిరణ్ కుమార్,తానికొండ నాగేశ్వరరావు , వీరిశెట్టి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి. కృష్ణంరాజు , ఎస్ నరసింహారావు తదితరు నాయకులు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నష్టపరిహారం ఇవ్వకుండా నిర్మాణాలు కూల్చివేత

### - ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న హైవే గుత్తేదారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మైదుకూరు నుండి సింగరాయకొండ వరకు నిర్మిస్తున్న 167బి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రెవెన్యూ సర్వే చేయకుండా హైవేగుత్తేదారుల సిబ్బంది దౌర్జన్యంగా ప్రొక్లెయినర్లతో నిర్మాణాలు కూల్చివేయడంపై భాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోవిలంపాడు గ్రామంలో జాతీయరహదారి నిర్మాణంలో భాగంగా డ్రైనేజీ కాలువలు నిర్మించడానికి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా మంగళవారం ప్రొక్లెయినర్లతో స్థానిక ప్రధానరహదారిలోని పలు కుటుంబాలకు చెందిన నిర్మాణాలను హైవేగుత్తేదారుల సిబ్బంది ప్రొక్లెయినర్లతో కూల్చివేయడంపై భాదితులు ఆందోళన ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా గూడంశెట్టి తిరుపతమ్మ నివాసముంటున్న ఇంటి ప్రహారీగోడ అదేవిధంగా పలువురి నిర్మాణాలు ప్రభుత్వంగాని గుత్తేదారులు గాని ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని ప్రస్తుతం నిర్మాణాలు చేపట్టాలంటే వేలాదిరూపాయలు వెచ్చించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికస్థోమత లేదని కావున ప్రభుత్వం గుత్తేదారులు నష్టపరిహారం అందించాలని భాదితులు కోరుతున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారి కాంట్రాక్టర్ సిబ్బంది గ్రామస్థులపట్ల దురుసుగా మాట్లాడటం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

## చీమకుర్తిలో ఇంటింటి కొళాయి కనెక్షన్ సర్వే ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 1 నుండి 20 వార్డుల వరకు ఇంటింటికి నీటి కొళాయి కనెక్షన్ (డ్రింక్ ఫ్రం టాప్) ఉండుటకు సంబందించి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ఎన్.ఈశ్వరరాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఉండాలనే ఉద్దేశ్యంతో వార్డ్ సెక్రటరీలతో సర్వే చేయించవలసినదిగా సర్వేకి సంబందించిన యాప్‌ను సెక్ర టరీలకు ఇవ్వటం జరిగిందన్నారు. అందుకు సంబందించి టీంలను ఏర్పాటు చేయటం జరిగిందని, సెక్రటరీలు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు విధులకు హాజరై వాటర్ ట్యాప్ సర్వే యాప్‌లో ఉండే విధంగా ప్రతిరోజు ఎన్ని వాటర్ ట్యాప్ సర్వే చేసారో మేనేజరుకు తెలియజేయాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు తెలిపారు. కమిషనర్‌తో పాటు ఆర్.ఐ.మురళి, పంచాయతీ సెక్రటరీ శ్రీను, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్మినిస్ట్రేటివ్ ఉత్తర్వుల పట్ల ఉపాధ్యాయుల తీవ్ర నిరాశ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వుల పట్ల ఉపాధ్యాయ వర్గం తీవ్ర నిరాశ నిస్పృహలతో వున్నారు. ఈ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఏ.పి.టీ.ఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యా రంగానికి గొడ్డలి పెట్టుగా ఉన్న 117 ఉత్తర్వులు రద్దు చేసి 53 ఉత్తర్వులు ప్రకారం పదోన్నతులు తదుపరి మాత్రమే వర్క్ అడ్జస్ట్మెంట్ చెయ్యాలా, ప్రభుత్వ పాటశాలల్లో నమోదు పెరగాలంటే ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖా మంత్రి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలి. అన్ని మేనేజ్మెంట్లలో పదోన్నతులు నిర్వహించాలి. ప్రస్తుతం మండలంలో సర్ప్లస్ వారిని మండలంలోనే అడ్జస్ట్ చేయాలి. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం తరువాతే ఈ ప్రక్రియ నిర్వహించాలని ఏ.పి.టీ.ఎఫ రాష్ట్ర కౌన్సిలర్ వై.శ్రీనివాసులు, జిల్లా అదనపు కార్యదర్శి ఎస్.హుమయున్ కబీర్, జిల్లా బాధ్యులు డి.వెంకటేశ్వర్లు, టీ.పాండు రంగస్వామి, జి.పాండు, గిద్దలూరు మండలం ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షులు బి.దేవసహాయం, కొమరోలు మండలం ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షులు డి.వి.పిచ్చయ్య, ఇతర నాయకులు ఎస్.కె.ఆరిఫ్, ఎస్.కె.నూర్ అహమ్మద్, ఎమ్‌వి రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## చీమకుర్తిలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రతి భారతీయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి ప్రోత్సాహించడం ద్వారా వారిలో దేశభక్తి, జాతీయతాభావాన్ని స్ఫూర్తిని పెంపొందించడం కోసం ఉద్దేశించిన హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీమకుర్తి లిటిల్ స్టార్ హైస్కూల్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఉపాద్యాయులు మరియు విద్యార్థులచే పాఠశాల ప్రాంగణం నుండి బస్టాండ్ వరకు 100 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.సుబ్బారావు, లిటిల్ స్టార్ హైస్కూల్ కరస్పాండెంట్ మారెళ్ల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ యం.డి.రజియా సుల్తానా, పాఠశాల ఇన్‌చార్జి కె.సత్యనారాయణ, చిరంజీవి, శ్రీను, మమత, శైలజ తదితరుల పాల్గొన్నారు .

## పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు (గ్రేడ్ -1 నుండి 5) మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు రిఫ్రెష్‌మెంట్ శిక్షణను 12వ తేది నుండి 14వ తేది వరకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.. రెండవ రోజు మంగళవారం శిక్షణా కార్యక్రమంలో యస్.డబ్లు.పి.సి.షెడ్ పి.నాయుడుపాలెం గ్రామంలో ఘన వ్యవర్థాల నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటనలో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లకు, ప్లాప్ మిత్రాలకు చెత్త సేకరణ, పొడిచెత్త వేరు చేయుట, వర్మికం పోష్టు తయారి మరియు మార్కెటింగ్ చేయుటకు ప్లాప్ మిత్రాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవేంద్ర,



విస్తరణాధికారి సి.హెచ్.శ్రీనివాసులు, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో సరుకులు వితరణ చేసిన ఒంగోలు స్వచ్ఛంద సేవా సంస్థ వింగ్స్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఒంగోలు వింగ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ చింతపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో బాపట్ల లోని బేతనీ కాలనీ లో ఉన్న 125 మంది రోగులు హెచ్ఐవి, కేన్సర్, కుష్టు వ్యాధి, దివ్యాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు వింగ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జి వైస్ ప్రెసిడెంట్ మల్లిఖర్జునరావు, టీడీపీ నాయకులు బాపట్ల విజిటబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ వి వెంకటేశ్వరులు పంపిణీ చేశారు. సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ బాబ్జి మాట్లాడుతూ మా వింగ్స్ సంస్థ నుండి బాపట్ల లో 125 కుటుంబాలకు, టి.ఎస్ పురం లో 130 అనాధ చిన్నారులకు కుటుంబాలకు, ఒంగోలు లో హెచ్ఐవి, క్యాన్సర్, కుష్టు వ్యాధి, దివ్యాంగులు 40 కుటుంబాలకు, వితంతువులు వృద్ధులకు 20 కుటుంబాలకు, వేటపాలెం లో కుష్టు రోగులకు 25 కుటుంబాలకు, చిన్నగంజాం లో ఆయా రోగులైన 60 కుటుంబాలకు ప్రతీ నెల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతనికాలనీ నూతన కమిటీ ప్రెసిడెంట్ మూర్తిగని నటరాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దేశభక్తి ఉండాలి
### - విహెచ్పి రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని ఉప్పరపాలెం బృందావనం కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ లో విశ్వహిందూ పరిషత్ సత్సంగ పట్టణ మహిళ కార్యదర్శి బండ్రెడ్డి రజని పిల్లలకు 2024 ఆగస్టు 15, 78 వ భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వతంత్ర సమరయోధుల త్యాగాలను తెలియజేసి. స్వాతంత్ర సమరయోధులు ను స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించి సంఘీభావం తెలిపారు.

## ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు : ప్రభుత్వం సదవకాశం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదా రులు, వారి వారి విద్యుత్ బిల్లులను ఫోన్పే ద్వారా చెల్లించుకోవచ్చునని మంగళవారం ఉత్తర్వులను విడుదల చేస్తూ సదవకాశాన్ని కల్పించింది.ఇటీవల విద్యుత్ బిల్లులు చెల్లింపులకు నూతన యాప్ ను విడుదల చేయటంతో దాని ద్వారా వినియోగదారులను బిల్లులు చెల్లించుకోవడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ప్రభుత్వం గతంలో మాదిరిగా,ఫోన్ పే గూగుల్ పే ల ద్వారా బిల్లులు చెల్లించుకునే వీలు కల్పించడం జరిగింది.ఈ అవకాశాన్ని వినియోగదారుల వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.

## వేమూరు ఎస్సైగా రవికృష్ణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా గళ్ళ రవికృష్ణ మంగ ళవారం బాధ్య తలు చేపట్టారు. బాపట్ల జిల్లా విఆర్ నుండి వేమూరుకు బదిలీ అయిన ఆయ నకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధి గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.అసాంఘిక కార్యక లాపాలను ఉపేక్షించేది లేదన్నారు.చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# భూముల సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



నగరం, మేజర్‌న్యూస్ : గ్రామ స్థాయిలో పంట భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా తీసికొని ఆయా రెవె న్యూ గ్రామాల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు స్థానిక మండల తహశీల్దారు ఎన్. సత్య నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆయా రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భూమికి సంబంధించిన వ్యక్తులు తమ భూమి కజ్జాలు, సెక్షన్ 22ఎ తారుమారు లాంటి సమ స్యలు పరిష్కారానికి అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామంలో పర్యటించి రైతుల నుంచి వినతి పత్రాలు తీసుకుని పరిష్కరిస్తుందన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు ఆయన జారీ చేశారు. గ్రామ సచివాల యాలు, పంచాయితీ కార్యాలయాల్లో ఈ సదస్సులు జరుగుతాయని, సంబంధిత గ్రామ రెవెన్యూ అధి.కారులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సర్వేయర్లు, ఎండోమెంట్ అధికారులు పాల్గొంటారని సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ సదస్సులు జరిగే గ్రామాలు:**

ఈ నెల 16న పమిడిమర్రు, 17న పెద్దవరం, సివంగులపాలెం, 20న తోటపల్లి, 21న కొలగానివారిపాలెం, 22న ధూళిపూడి (నార్త్), 23న ధూళిపూడి (సౌత్), 24, అద్దంకివారిపాలెం, 27న బోరమాదిగపల్లి, 28న ఏలేటిపాలెం, 29న వెనిగళ్ళవారిపాలెం గ్రామాల్లో సదస్సులు జరుగుతాయి. అలాగే సెప్టెంబర్ 3న నగరం, 4న పూడివాడ, 5న ఈదుపల్లి, 6న మీసాలవారిపాలెం, 10న పెదమట్లపూడి, 11న చినమట్లపూడి, 12న సిరిపూడి, 13న పెదపల్లి, 17న సజ్జావారిపాలెం, 18న అల్లపర్రు, 19న మంత్రిపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయి.

## మత్తు పదార్థాలు జీవితంను నాశనం చేస్తాయి




రేపల్లే, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలు జీవితంను నాశనం చేసి సమాజంలో చెడ్డపేరు తీసుకువస్తాయని స్థానిక ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా. టీ. సి. రవి చంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కళాశాల ఎన్ సి సీ విద్యార్థులు నిషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా రేపల్లె మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో ర్యాలీ నిర్వహించి, మత్తు పదార్థాల వినియోగం వలన తలెత్తే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్గించారు. అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పొగాకు మత్తుప దార్థాలైన గంజాయి, సారాయి, కొకైన్ లను వినియోగిస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుందని, ఆర్థికంగా కుటుంబాలు చితికి పోతాయని నినాదలు చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అవ గాహన కలిగి మంచి మార్గాలను ఎంచుకొని తల్లిదండ్రులకు గ్రామానికి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆ విధంగా ముందుకు సాగాలంటే విద్య పట్ల మక్కువ చాలా అవసరం అన్నారు ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలకు యువత బానిసలై తమ జీవితంలో నాశనం చేసుకుంటున్నారని వారందరూ ఒక్కసారి కుటుంబ సభ్యుల గురించి ఆలోచన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్. సి. సి. కేర్ టేకర్ కె. బాలగురవయ్య, తెలుగు అధ్యాపకులు ఎం. భీమయ్య , హిస్టరీ విభాగధిపతి డా. మండపాటి దాసు , విద్యార్థిణీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ లో మండల విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుళ్ళపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మండలం లోని పెసర్లంక,సూరేపల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించినట్లు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు దేశ స్వతంత్ర కోసం చేసిన త్యాగాలను నేటితరం విద్యార్థి, విద్యార్థులకు తెలియచేయుటకు దేశభక్తిని పెంపొందించ డంలో విద్యార్థులు యొక్క మేధోశక్తిని పెంపొందించ డానికి,క్విజ్ దోహదం చేస్తుందన్నారు.ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంటు గుర్రం మురళీమోహన్ మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీలు లలో జిల్లావ్యాప్తంగా 25 టీములు పాల్గొనడం జరిగిందని ప్రధానంగా స్వతంత్రదినోత్సవం పోరాటాల చిత్రాలు,జాతీయ నాయకులు యొక్క ఫోటోలు, ఆడియో, విడియో ద్వారా మొదటిగా ప్రిలిమినరీ రౌండ్ నిర్వహించి, ఫైనల్ రౌండ్‌లో 6 ఆరు టీములకు నిర్వహించడం జరిగిందన్నారు. క్విజ్ పోటీలో ద్వితీయ స్థానం సూరేపల్లి వి పి అండ్ జి ఎస్ ఎమ్ హైస్కూల్ విద్యా ర్థులైన పి ఆదర్శ బాబు ఏబీవీ శ్రీనివాస్ ఎం హర్ష మణికంఠలు సాధించగా,భట్టిప్రోలు మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి సునీత, ఎం భవ్య శ్రీ, ఎం తేజశ్రీ లు తృతీయ స్థానం దక్కించు కోగా, ప్రోత్సా హక బహుమతుల విజేతలుగా భట్టిప్రోలు విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని ఆయన తెలియజేశారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై రెండో రోజు శిక్షణా కార్యక్రమం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రామ సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజై న మంగళవారం గ్రామాలలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పనితీరుపై అవగాహన కల్పించడం జరిగింది. మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణను మెరుగ్గా నిర్వహిస్తున్న ఆళ్ళమూడి మరియు కోనేటిపురం గ్రామప ంచాయతీలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఆయా కేంద్రాలలో జరుగుతున్న వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని ఇతర గ్రామాల క్లాప్ మిత్రా లు పరిశీలించారు.ఈ విధానాన్ని అన్ని గ్రామాల వారు అలవ ర్చు కోవాలని ఎంపీపీ డి.వి.లలితకు మారి పంచాయతీ కార్య దర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.వి. లలిత కుమారి, జెడ్పిటిసి టి.ఉదయభాస్కరి,ఎంపీడీవో మరి యు ఈవోపీఆర్డి టి.ఊహారాణి,పలు గ్రామాల సర్పంచులు, అందరూ పంచాయతీ కార్యదర్శులు,క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన ఎన్ జి ఓ నాయకులు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మోర్ల శ్రీనివాసరావు ను మంగళవారం ఏ.పి.ఎన్. జి.ఓ.డివిజన్ అధ్యక్షులు కొండేటి అంకమరావు, కార్యదర్శి జి.గంగాధర రావు,కోశాధికారి శ్రావణ్ కుమార్, సభ్యులు రాంబాబు,దీపిక,ఝాన్సీ, అన్నపూర్ణ, శివ రామకృష్ణ తదితరులు తహశీల్దార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## పాఠశాల లో ఆకస్మిక తనిఖీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలం లోని ఆళ్ళమూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో టి ఊ హారాణి,ప్రజా ప్రతిని ధులతో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జడ్పీటీసీ తిరువీదుల ఉదయ భాస్కరి లతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండి వడ్డించే భోజనంను వారు రుసి చూసి సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో డి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




కర్లపాలెం,మేజర్‌న్యూస్: పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల పంచాయతీల అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల శిక్షణ కేంద్రం ట్రైనింగ్ ప్రిన్సిపాల్ కె.శ్రీని వాసరెడ్డి అన్నారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామం పి సి షేడ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పారిశుధ్యం ,గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, వీధిదీపాలు నిర్వహణపై 3 రోజుల పాటు కర్లపాలెం, పిట్టలవానిపాలెం, పర్చూరు మండలాల గ్రామ సర్పంచ్‌లు, ఈ ఓ పి ఆర్‌డిలు, కార్యదర్శులకు శిక్షణ తరగతులను గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ. ప్రారంభించి సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాతా లీలా ప్రసాదరావు, కర్లపా లెం, పిట్టలవానిపాలెం, పర్చూరు మం డలాల ఈ ఓ పి ఆర్ డి లు ఏలీషా బాబు,కె.పద్మజ, ఏ. రామకృష్ణ, ఐటీసీ ఎండి సిహెచ్ పార్థసారథి, సర్పంచ్‌లు , కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ తెలిస్తే వైసీపీ నేతలు పలాయన మంత్రం జపించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: యువ నాయకుడు,రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ రూపొం దించిన రెడ్ బుక్ తెరిస్తే,గత వైసిపి ప్రభుత్వ పాలనలో నేరాలు-ఘోరాలు చేసిన వైసీపీ నేతలు రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాలకు పలాయన మంత్రం జపించాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమర్తా అనురాధ అన్నారు.మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ నారా చంద్రబాబు నాయుడు ఇంటిపై దౌర్జన్యకాండ సృష్టించినప్పుడు గుర్తుకు రాలేదా, అగ్రిగోల్డ్ భూములు వ్యవహారంలో జోగి రమేష్ మర్చి పోయినట్టు ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారు. త్వరలో జోగి రమేష్ చేసిన అన్యాయాలు,అక్రమాలను అధికా రు లు తేటతెల్లం చేస్తారని అనురాధ పేర్కొన్నారు. అప్పుడు వైసీపీ నేతల బండారం బట్టబయలవుతుందన్నా రు.

## నగర పంచాయతీలోని ప్రధాన డ్రైనేజీలకు మోక్షం





పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చొరవతో నగర పంచాయతీ పరిధిలో సంవత్సరాల తరబడి చెత్తతో పేరుక పోయిన ప్రధాన డ్రైనేజిలకు మోక్షం కలిగింది. పట్టణంలోని ప్రధాన కాలువల్లో పూడికతీత పనులకు నగర పంచా యతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావులు శ్రీకారం చుట్టారు. ఆయా పనులను టిడిపి నాయకులు షేక్ రసూల్, షేక్ మౌలాలి, వీరిశెట్టి సురేష్ , షేక్ కాలేషా లు దగ్గరుండి పర్యవేక్షించారు.

## స్వాతంత్ర దినోత్సవం రోజున జంతువధ నిషేధం

రేపల్లే, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవం పురస్కరిం చుకొని పట్టణంలో ఎక్కడ జంతువధ విక్రయాలు చేపల విక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి మం గళవారం ప్రకటనలో తెలిపారు రెస్టారెంట్లలో కూడా మాం సపు వంటకాలు నిషేధమని ప్రభుత్వ ఆదేశాలను అతిక్ర మిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## ఈనెల 16 నుండి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ కే రవిబాబు తెలిపారు ఈ రెవెన్యూ సదస్సులు ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయాల లో నిర్వహించనున్నట్లు రైతులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు అవకాశం ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని రెవెన్యూ సమస్యలకు సంబంధించిన అన్ని సమస్యలను ఈ సదస్సులలో పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు.

## తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: తహసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన ఎం.వి కృష్ణారెడ్డిని మంగళవారం టిడిపి నాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవు లూరి ఎలమంద, మాజీ సర్పంచ్ మల్లవరం వెంకట రావు, కంబాలపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవు లూరి కోటప్ప నాయుడులు ఉన్నారు.

# విద్యార్థుల హర్ ఘర్ తిరంగా అవగాహన ర్యాలీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వల పాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే మౌలాలి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని విద్యార్థులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతం త్రం ఎలా వచ్చిందో, గతంలో స్వాతం త్రం కోసం మహా నాయకులందరూ ఎలా పోరాడి, ఉద్యమాలు చేశారో పురవీధులలోని కూడలిలోని ప్రజలకు అవగాహన పరిచారు. ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయతా భావం పుష్కలంగా ఉండాలన్నారు. నాటినాయకులను స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు షేక్ షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని జంగంగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యాభై వేల రుపాయల విలువగల ఒక జత తెలుపురంగు దుస్తులను గ్రామస్తులు నెమిలిదిన్నె రంగారెడ్డి, వారి మాతృమూర్తి వీరమ్మ ద్వారా అందచేసారు. అమెరికాలో సాఫ్ట్వేర్ గా ఉద్యోగం చేస్తున్న రంగారెడ్డి గ్రామానికి వచ్చిన ప్రతిసారీ పాఠశాల విద్యార్థులతో మమేకమై మాట్లాడటం, వారికీ ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి రూ.2వేలు చొప్పున ఇవ్వటమే కాక ప్రధమ, ద్వితీయ స్థానాలలో ఉన్నా వారికీ వరుసగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు బహుకరించడం వారి దాతృత్వ ఔదార్యానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామస్తులు ఇలాంటి సహకారాన్ని అందించడం పాఠశాల సమగ్ర అభివృద్ధికి శ్రీకారమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.పిచ్చి రెడ్డి, కె.జాన్, కాంతారావు నాయక్, ఎం.నారాయణ, రవీంద్ర నాయక్, లలిత, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి





రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సుప్రీంకోర్టు హైకోర్టు అమలు చేస్తున్న చట్టాలు పట్ల అవగా హన కలిగి ఉండాలని రేపల్లె మండల పారా లీగల్ వాలం టీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, న్యాయవాది జి కుమార్ బాబులు అన్నా రు. పట్టణంలోని బిసి బాలికల హాస్టల్లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం జరిగింది. విద్యార్థులు లకు మారిన చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్య ంలో నిర్వహించబడిన ఈ ఉచిత న్యాయ విజ్ఞాన శిబిరం నందు న్యాయవాది కుమార్ బాబు మాట్లాడు తూ విద్యార్థిని లు సమాజం పట్ల అవగాహన కలిగి చట్టాల ను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిం చారు. విద్యార్థిని లు మరి ముఖ్యంగా సమాజంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి ఎంతో ధైర్య సాహసాలు కావాలని ఆ ధైర్య సాహసాలు చట్టం గురించి తెలుసుకుంటే ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హాస్టల్ వార్డెన్ నిర్మల, విద్యార్థులు, కోర్టు అధికారి ఆచార్యులు, తదితరు లు పాల్గొన్నారు.

# వర్గీకరణ వ్యతిరేక ఉద్యమ కార్యాచరణ సమావేశం



చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని చీమకుర్తిలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ సమా వేశం మంగళవారం సాయంత్రం వేమా శేషు అధ్యక్షత న జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, భవిష్యత్‌లో రిజర్వేషన్ లను వెత్తివేసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బండ్ల డేవిడ్ హాజరై ఎస్సీ వర్గీకరణ పేరుతో అంటరానితనాన్ని పెంచిపోషిస్తున్నారని, ఇడబ్ల్యుయస్ రిజర్వేషన్ కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు, దళి తుల ఐక్యతను దెబ్బతీసే విధంగా రాజకీయ నాయ కులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. దళిత నాయకులు వేమా బాల కోటి మాట్లాడుతూ వర్గీకరణ తో మాలలు తీవ్రంగా నష్టపోతారని, కులగణన జరగాలని, ఎవరి జనాభా ఎంతో తెల్సాసిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రామ చంద్ర కమిషన్ ఇచ్చిన నివేదిక రాజకీయ కుట్రతో కూడు కుందని, ఎబిసిడి వర్గీకరణ సైక్లింగ్‌లో ఒక కులానికే న్యాయం జరిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్య మ కార్యాచరణ రూపొందించుటకు కమిటీ కన్వీనర్‌గా బండ్ల డేవిడ్‌ని ఎన్నుకోవడం జరిగింది. కో కన్వీనర్‌లుగా దాసరి హనుమంతరావు, వేమాశేషు, వేమా బాలకోటి, బండ్ల కొండ లరావు, పిల్లి కోటేశ్వరరావు, మట్టిగుంట రామాంజులు తదిత రులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపట్నం ఎంపీడీవోగా సుజాత



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి సుజాత బాధ్యతలు చేపట్టారు. సోమవారం నెల్లూరు జిల్లా కొండాపురం ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహి స్తూ ఎన్నికల అనంతరం తిరిగి కొత్తపట్నం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన పణి కుమార్ నాయక్ శుక్రవారం రిలీవ్ అవ్వడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన వెంటనే సర్పంచ్ పంచాయతీ కార్య దర్శులకు నిర్వహించే మూ డు రోజుల శిక్షణా కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. త్వరలోనే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను మర్యాదపూ ర్వకంగా కలవనున్నారు.

## సంతమాగులూరు ఎంపీడీవోగా లక్ష్మీదేవి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: నూతన ఎంపీడీవో గా జి లక్ష్మీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా లక్ష్మీదేవి సంతమా గులూరు ఎంపీడీవో గా బదిలీపై వచ్చి మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు.

## ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ పట్టివేత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో ని పందిళ్ళపల్లిలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం పట్టుకున్నారు. వేటపాలెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టి రెండు రోజులు పూర్తి కాకుండానే ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించడం జరిగింది. ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిరంతరం ఇసుక అక్రమ రవా ణాపై పోలీసులు గస్తీ నిర్వహిం చడం జరుగుతుందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరి ంచారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో ఉంటేనే**

## గ్రామ అభివృద్ధి సాధ్యం

**- మండల అభివృద్ధి అధికారి పి. సుజాత**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమన్వ యంగా ఉండి ముందుకు వెళ్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని మండల అభివృద్ధి అధికారి పి సుజాత అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలో సర్పంచులు గ్రామ కార్యద ర్శులకు నిర్వహించిన మొదటిరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈఓఆర్‌డి బాల చెన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ కార్య దర్శులు నిర్వహించిన విధులు సక్రమ ంగా చేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని ప్రతి అంశము సర్పం చులకు తెలియ పరచవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. గ్రామపం చాయతీలు అభివృద్ధి సాధించాలంటే పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు సమన్వయంతో పని చేసినప్పుడు మాత్రమే విజయం సాధించగలరని గ్రామ పంచాయితీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలి యజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తరణ అధికారి బాల చెన్నయ్య పరిపాలనాధికారి పాల్గొన్నారు.